ప్రజాశక్తి

శనివారం 21 అక్టోబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడితో
రణరంగంగా అవనిగడ్డ 3లో

బీమా చెల్లింపుల్లో జాప్యం 6లో

మచిలీపట్నంలో దీక్షలను భగ్నం చేస్తున్న పోలీసులు

ఒపిఎస్ కోరుతూ

యుటిఎఫ్ దీక్షలు

మచిలీపట్నంలో భగ్నం చేసిన పోలీసులు

... వార్తలు 2, 7వ పేజీల్లో

నందిగామలో దీక్ష చేపట్టిన యుటిఎఫ్ నేతలు

క్యూలైన్లన్నీ కిటకిట

సిఎం జగన్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న మంత్రి సత్యనారాయణ తదితరులు

- సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ
- పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం జగన్

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆరో రోజు మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మను దర్శించుకునేందుకు యాత్రికులు పెద్దసంఖ్యలో రావడంతో క్యూలైన్లన్నీ కిటకిటలాడాయి. రద్దీ దృష్ట్యా వివిపి దర్శనాలను అధికారులు రద్దు చేశారు. గురువారం అర్ధరాత్రి 1.30 గంటల నుంచి యాత్రికులకు అవకాశం కల్పించారు. కనకదుర్గమ్మకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించారు. జగన్‌కు పూర్ణకుంభంతో పండితులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అందజేశారు.

... వార్తలు 4వ పేజీలో

వ్యవసాయానికి తొమ్మిది గంటలు ఇవ్వాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: రైతులు పంటలు పండించేందుకు ప్రభుత్వం ఇస్తున్న వ్యవసాయ కరెంటును నిరంతరాయంగా 9 గంటల సరఫరా చేయాలని రైతు, కౌలు రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా నాయకులు గువ్వల సీతారామరెడ్డి, మద్దిరెడ్డి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ, మండలంలోని రైతులు పండించే పంటలు వర్షాభావ పరిస్థితుల రీత్యా ఎండిపోతున్నట్లు తెలిపారు. ఒకవైపున సాగర జలాలు లేవు, మరోవైపున బోర్లు ద్వారా నీరు ఇచ్చేందుకు నిరంతరాయ కరెంటు సప్లై లేదని ఆవేదన చెందారు. ఆర్లపాడు తదితర గ్రామాలకు చెందిన రైతులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తమ పంటలైన మిర్చి, ప్రతి, వరి నిలువున ఎండిపోతున్నాయని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కనికరం చూపి అవకాశం ఉంటే సాగర జలాలు, లేదంటే 9 గంటల నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసి పంటలను కాపాడాలని కోరారు. సంబంధిత అంశా లతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్‌శాఖ అధికారి కొమ్మ వాసుకు అందజేశారు.

మంచినీటి పంపింగ్ స్కీమ్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం రుద్రవరం గ్రామంలో వైరా యేరు పంపింగ్ స్కీము మరమ్మత్తులు గురికావడంతో వారం రోజుల నుంచి ప్రజలు మంచినీటి ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో 2000 జనాభా పైగా ఉన్నారు. పల్లగిరి మున్నేరు నుండి వచ్చే సిడబ్ల్యూసి స్కీమ్ పైప్ లైన్ సక్రమంగా నీరు రాకపోవడంతో ప్రజలకు తీవ్ర మంచినీరు దాహార్తికి గురవుతున్నారు. ప్రజలు మంచినీటి ఇబ్బందులకు గురికావడంతో రుద్రవరం గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచి ముప్పాళ్ల జానజాన్ కోటయ్య, పంచాయతీ కార్యదర్శి నాని బాబు స్పందించి యుద్ధ ప్రాతిపదికన వైరా ఏరులో ఉన్న మోటార్లు రిపేర్ చేయిస్తున్నారు.గురువారం పంచాయతీ కార్యదర్శి నాని బాబు వైసీపీ నాయకులు మధు దగ్గరుండి బోరు మరమ్మత్తులు నిర్వహించారు. సుమారు 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి బోరు మరమ్మత్తులు చేయించినట్టు పంచాయతీ కార్యదర్శి నాని బాబు తెలిపారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పాత బైపాస్ గ్యాస్ కంపెనీ సమీపంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటెలిజెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. బేరోతుల వెంకటేశ్వరరావు వద్ద నుండి 193 తెలంగాణ మద్యం సీసాలను పట్టుకుని కేసు నమోదు చేశారు. నందిగామ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఇంటిలిజెన్స్ సిఐ ఎన్.ఇంద్రజిత్, ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - విజయవాడ : హత్య కేసులో భర్తను చంపిన భార్యకు, ఆమె ప్రియుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10 వేలు జరిమానా, ఈ హత్యకు సహకరించిన ఐదుగురు ముద్దాయిలకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.నాలుగు వేలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.618/2016 సెక్షన్ 449, 302, 380 ఆర్/డబ్ల్యు 201, 120(బీ), 109, 411 ఆర్/డబ్ల్యు కేసులో నిందితులైన ఎ-1. నిల్లా మల్లికా నాగ కోట సోమేశ్వరి,ఎ-2. మజ్జి సింహాచలం, ఎ-3 బాజినీడు అంకామారావు, ఎ-4 ప్రతి హనుమంతరావు, ఎ-5 మరీడు దానయ్య, ఎ-6 షేక్ ఆదం షరీఫ్, ఎ-7 బొడ్డు లక్ష్మణరావు అను వార్లపై నేరం ఋజువైనందున శుక్రవారం స్థానిక 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి పి.భాస్కరరావు ఎ-1, ఎ-2 నిందితులకు జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా ఎ-3 నుండి ఎ-7 వరకు రెండు జైలు శిక్ష, రూ.4వేలు జరిమానా విధించారు. కేసుకు సంబంధించి గుణదల రైల్వే గేటు వద్ద గుర్తు తెలియని ఒక మగ శవంపై డిప్యూటీ రైల్వే సూపరింటెండెంట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయవాడ జిఆర్‌పి పోలీసు స్టేషన్ వారు అనుమానాస్పద మతిగా క్రైం.నెం.350/2016 సెక్షన్ 174 సిఆర్‌పిసిగా నమోదు చేసిన దాని ప్రకారం పోలీసులు విచారణ చేశారు. అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్ వారు దర్యాప్తు అనంతరం 2017 జనవరి 20న ఎ-1ను నకదుర్గ వారది వద్ద ఎ-2 నుండి ఎ-7 వరకు ముద్దాయిలను రామవరప్పాడు ఫ్లై-ఓవర్ వద్ద అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం శుక్రవారం 12వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ పి.భాస్కర రావు నిందితులకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.జైరామ్, సి.ఎం.ఎస్. ఇన్‌స్పెక్టర్, అప్పటి అజిత్‌సింగ్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌లు ఎస్.ప్రసాద్ రావు, ఎం.సత్యనారాయణ, కష్ణంరాజు, సహెరబేగం, సి.ఎమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 27 మంది సాక్షులను విచారించారు.

ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని దీక్షలు

మైలవరంలో ఓపిఎస్ సాధనకై దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - మైలవరం : జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఒపిఎస్ సాధనకై యుటిఎఫ్ మైలవరం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గహం ఎదురుగా ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నిరవధిక దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సిపిఎం మండల కార్యదర్శి రావు రమేష్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి జ్యోతి, ఫ్రూట్స్, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు సంఫీుభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ పాదయాత్ర సమయంలో ఒపిఎస్ అమలు చేస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ ఇంతవరకు నెరవేరలేదని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మైలవరం మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మండల అధ్యక్షురాలు ఎం.శ్రీలక్ష్మి, కార్యదర్శి ఎ.విజయలక్ష్మి, రిటైర్డ్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర రెడ్డి, యుటిఎఫ్ నాయకులు డి.ప్రసాద్, ఎం.తిరుపతిరావు, పి.హనుమంతరావు, జై ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** స్థానిక కంచల సుబ్బారావు భవన్ (యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం)లో శుక్రవారం రిలే నిరాహార నిరసన దీక్షలు ఉపాధ్యాయులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు దీక్ష మాలలను పదవి విరమణ చేసిన కంచర్ల వెంకట సత్యనారాయణ ప్రసాద్, చెరుకుమల్లి శ్రీనివాసరావు, బాదర్ల వీరాంజనేయులు, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు మన్నేపల్లి కష్ణయ్య పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దీక్షలో కూర్చున్న నందిగామ డివిజన్లోని వివిధ మండల బాధ్యులు అల్లిక నరసింహారావు సుబ్రహ్మణ్యం, తదితరులకు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు మన్నేపల్లి కష్ణయ్య నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. **తిరువూరు :** పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తిరువూరులోని యూటిఎఫ్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ అధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను జిల్లా గౌరవాధ్యక్షుడు మచ్చా శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ముఖ్య మంత్రి, ఆనాటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహనరెడ్డి ఎన్నికలలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు తాము అధికారం లోకి వచ్చిన వారంలోగా సిసిఎస్‌ను రద్దు చేస్తానని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన తరువాత రద్దు చేయకపోగా సిపిఎస్ స్థానంలో మోసపూరితమైన జీపిఎస్ (గ్యారంటీ తీసి పెన్షన్)ను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ముత్తయ్య, వినయకుమార్ పాల్గొన్నారు.

తిరువూరులో...

సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.5.38 లక్షలు మంజూరు చేశారు. ముప్పాళ్ళ గ్రామానికి చెందిన రావూరి సత్యనారాయణకు రూ.65 వేలు చింతలపాడు గ్రామానికి చెందిన చింతకాయల శివకుమారికి రూ.3.50 లక్షలు, కీసర గ్రామానికి చెందిన కుక్కల సీతకు రూ.1.30 లక్షలు.. నందిగామ కష్ణనగర్‌కు చెందిన బి.మహాలక్ష్మికి రూ.8 వేలు.. అనాసాగరానికి చెందిన నల్లా లక్ష్మీరాజ్యానికి రూ.55 వేలు మంజూరైన చెక్కులను నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామానికి చెందిన ఉపెల్లి జీవరత్నం (లారీ డ్రైవర్) రోడ్డు ప్రమాదంలో మతిచెందగా రూ.5 లక్షల వైఎస్‌ఆర్ బీమా మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. **జగ్గయ్యపేట :** నియోజకవర్గంలోని నందిగామ మండలం కోణతమాత్మకూరు గ్రామానికి చెందిన మట్కాల సాంబశివరావు ఇటీవల కాలంలో మరణించారు. శాసనసభ్యులు ఉదయభాను విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దష్టికి తీసుకువెళ్లడంతో రూ.3 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. గౌరవరం గ్రామానికి చెందిన చివటం సీతారాములు ఇటీవల ప్రమాదవశాత్తు మతి చెందగా వైఎస్‌ఆర్ బీమా కింద మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కు శుక్రవారం జగ్గయ్యపేట పట్టణం బి.కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సామినేని ఉదయభాను, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

జగ్గయ్యపేటలో చెక్కులు అందజేస్తున్న దృశ్యం

ఆరోగ్య సురక్ష... పేదలకు భరోసా

ప్రజాశక్తి - నందిగామ : జగనన్న ఆరోగ్య సురక్ష.. పేదలందరికీ ఆరోగ్య భరోసా అని నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్‌మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబారుపేట గ్రామ సర్పంచ్ ఐలపోగు రమ, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో కుల, మత, ప్రాంతా, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి మేలు జరుగుతుందని దీంతో ప్రజలకు ఆయన పట్ల మంచి అభిప్రాయం ఉందని దానిని ప్రతి ఇంటికి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కషి చేయాలని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ సమీపంలోని కోదాడ రోడ్డు బి కన్వెన్షన్ హాల్ ఏర్పాటు చేసిన వైసిపి నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసిపి కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, రాష్ట్ర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా రక్షణ భేరి'ని జయప్రదం చేయండి

సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి కామ్రేడ్ వెలగా లక్ష్మణరావు భవన్‌లో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కమిటీ విస్తత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యాసర వస్తువులు ధరలు ఆకాశానికి అంటుతున్నాయని పేర్కొన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 42 కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్‌లు తీసుకువచ్చి పెట్టుబడిదారీ వ్యవస్థలకు అనుగుణంగా కార్మికుల చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారని, కాంట్రాక్టు వర్కర్స్ కనీస వేతనం 26 వేలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, పర్మినెంట్ చేయకుండా కాలయాపన చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. నవంబర్ 15న జరిగే సిపిఎం బహిరంగ సభకు ఇబ్రహీంపట్నం మండలం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం.మహేష్, కమిటీ సభ్యులు ఎ.విఠల్ రావు, సిహెచ్.శివ, వి.మురళీ మోహన్, ఇ.కొండలరావు పాల్గొన్నారు.

బహిరంగ సభ కరపత్రాలతో నాయకులు

క్రోమాలో ఫెస్టివల్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా ఎంటర్‌ప్రైజెస్ అయిన క్రోమా వార్షిక భారీ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ఆఫర్లను అందిస్తున్నట్లు సంస్థ రీజనల్ ఇన్‌చార్జ్ కె.కోమల్ ఒక ప్రకటనలో తెలిపారు. గృహోపకరణాలు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, లో ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25వ తేదీ వరకు అన్ని క్రోమా స్టోర్‌ల నందు పొంద వచ్చని తెలిపారు. క్రోమా షోరూమ్ నుండి కొనుగోలు చేసే కస్టమర్‌లు స్టోర్‌లలో లక్కీడ్రా ద్వారా కిక్ ఈవీ ద్వారా ఎలక్ట్రిక్ బైక్‌లను కూడా గెలుచుకునే అవకాశం ఉందని తెలిపారు.

గ్లెన్మార్క్ నూతన ఔషధాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : గ్లెన్మార్క్ ఫార్మా సంస్థ టైప్-2 మధుమేహం, ఇతర సమస్యలు ఉన్న పెద్ద వారికోసం నూతన ఔషదాలను రూపొందించినట్లు సంస్థ బిజినెస్ హెడ్ అలోక్ మాలిక్ ఒక ప్రకటనలో తెలిపారు. డిపిటి 4 ఇన్హిబిటర్, మెట్ఫార్మిన్ ఫిక్స్‌డ్ డోస్‌గా ఉంటాయని తెలిపారు. వైద్యుల సిఫార్సు మేరకు వాడాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో డయాబెటిస్ వంటి సమస్యతో పాటు ఇతర సమస్యలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికోసం నూతన ఔషదాలను అందిస్తున్నామని వైద్యుల పర్యవేక్షణలో వీటిని తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారి సత్యనారాయణ ప్రసాద్, రైతులతో కలిసి పంట పొలాలను జాతీయ కోశాధికారి మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నైజాం గేట్ నుండి అంజుమన్ ఏ ఇస్లామియా సంస్థ షేక్ రియాజ్ ఆధ్వర్యంలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాలని కోరుతూ శుక్రవారం శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా పౌరులపై చేస్తున్న దమనకాండలను, పౌరుల యొక్క ప్రాథమిక హక్కులను హరిస్తుందని, వారిని బందీలుగా చేస్తూ చిత్రహింసలకు గురిచేస్తుందన్నారు.

ఎంఎల్ఏ కార్యాలయం ముట్టడితో

రణరంగంగా అవనిగడ్డ

- హామీలు అమలు చేయాలని టిడిపి, జనసేన ధర్నా

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఏడాది అక్టోబర్ 20న అవనిగడ్డ కు వచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు సంవత్సర కాలం పూర్తయిన నెరవేర్చలేదని ఆరోపిస్తూ జనసేన, టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు పెద్ద సంఖ్యలో అవనిగడ్డకు చేరుకొని ధర్నాను అడ్డుకునేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ పార్టీల ప్రధాన నాయకులకు గురువారమే నోటీసులు అందజేయగా శుక్రవారం తెల్లవారుజాము నుండి ప్రధాన నాయకులను బయటికి రానివ్వకుండా గృహనిర్బంధం చేశారు. అవనిగడ్డ కు వచ్చే ప్రధాన రహదారుల వద్ద పోలీస్ పి కెట్లు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ తమ నాయకులను గహనిర్బంధం చేయడంతో ఆగ్రహించిన జనసేన టిడిపి పార్టీల కార్యకర్తలు పోలీసుల కళ్ళు కప్పి వైసిపి కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపైకి చేరుకు నీ ధర్నాకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి వ్యతి రేకంగా ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కార్యాలయంలోనే ఉన్న కార్యకర్తలు ఆగ్రహించి జగన్మోహన్ రెడ్డి జిందాబాద్ వైసిపి వర్ధిల్లాలి ఎమ్మెల్యే నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తుండగా కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే రమేష్ బాబు, కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జలాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావులు ధర్నా చేస్తున్న వారి వైపు రావడంతో కార్యకర్తలు కూడా వారిని అనుసరించారు. అప్పటికే సిఐ రమేష్ పరిస్థితి అదుపుతప్పుతోందని గమనించి ధర్నా చేస్తున్న వారిని అక్కడ నుండి పంపించేందుకు ప్రయత్నం చేస్తుండగా ఎమ్మెల్యే రమేష్ బాబు నరసింహారావులతో పాటు వైసీపీ కార్యకర్తలు కలిసి ధర్నా చేస్తున్న వారి వద్దకు రావడంతో ధర్నా చేస్తున్న వారిపై దాడి చేశారు. పోలీసులు ధర్నా చేస్తున్న వారిని అక్కడనుండి తరిమేయడంతో వారంతా సమీపంలోని వారి పార్టీ కార్యాలయానికి వెళ్లిపోయారు. దీంతో జనసేన నేతలు కార్యకర్తలను బస్సులో ఎక్కించుకొని నాగాయలంక, కోడూరు మండలాలకు తరలించగా తెలుగుదేశం కార్యకర్తలను మోపిదేవి చల్లపల్లి ఘంటసాల మండలాల్లో మధ్యాహ్నం వరకు తిప్పి తిరిగి ఎవరి కార్యాలయాలు వద్ద వారిని దించి వెళ్లిపోయారు. అయితే శుక్రవారం ఉదయం నుండే మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఇంటి వద్ద హై టెన్షన్ నెలకొంది. చల్లపల్లి సిఐ నాగ ప్రసాద్ అవనిగడ్డ సీఐ ఎల్ రమేష్ నేతత్వంలో ఘంటసాల, మోపిదేవి ఎస్ఐలు కుడిపూడి శ్రీనివాస్ పద్మల నేతత్వంలో 50 మందికి పైగా పోలీసులు మోహరించారు. బుద్ధ ప్రసాద్ ఆయన తనయుడు వెంక ట్రాంలను ఇంటి నుండి కదలకుండా నిర్బంధించారు.

జనసేన కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

అప్పటికే పెద్ద సంఖ్యలో అక్కడ చేరుకున్న కార్యకర్తలు గాంధీ క్షేత్రంలోకి వెళ్లకుండా పోలీసులు గాంధీ క్షేత్రంలో చొరబడి అక్కడున్న నేతలను బయటకు తీసుకువచ్చి అదుపులోకి తీసుకున్నారు. టిడిపి కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని వం తెన సెంటర్ వరకు రానివ్వ కుండా గాంధీ క్షేత్రం లోప లికి తోసివేసి తలుపులకు తాళాలు వేసి బంధించారు.

దాడికి నిరసనగా శనివారం అవనిగడ్డ బంద్

ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట రహదారిపై ధర్నా చేస్తున్న టిడిపి జనసేన కార్యకర్తలపై ఎమ్మెల్యే రమేష్ బాబు తో పాటు కడవకొల్లు నరసింహారావు తో పాటు పార్టీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ జనసేన టిడిపి నాయకులు శనివారం అవనిగడ్డ బందుకు పిలుపునిచ్చారు. శుక్రవారం టిడిపి జనసేన కార్యకర్తలను వారి కార్యాలయాలు వద్ద పోలీసులు వదిలి వెళ్ళిన అనంతరం టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు పార్టీ నాయకులతో జనసేన కార్యాలయానికి చేరుకొని దాడిలో గాయపడ్డ భోగాది రాజ్యలక్ష్మి కటికల వసంత్ పట్టు పసుపులేటి సీనులను పరామర్శించి వారికి

ఎసిబి దాడుల్లో పట్టుబడ్డ ఆర్ఐ

ప్రజాశక్తి-అవనిగడ్డ/మోపిదేవి : నాగాయలంక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పని చేస్తున్న నంద గీతాసారథి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రూ. 4500 లంచం తీసు కుంటుండగా ఎసిబి అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నాగాయలంక మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన వాగ్రెడ్డి పవన్ కళ్యాణ్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం ఆర్ఐ ని కలవగా రూ.4500 డిమాండ్ చేయడంతో బాధితుడు స్పందనలో అర్జీ పెట్టుకున్నారు. పూర్తి సమాచారంతో శుక్రవారం అవనిగడ్డలోని ఒక కూల్ డ్రింక్ షాప్ వద్ద దగ్గర నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి దాడి చేసి పట్టుకున్నారు. బాధితుడు ఫిర్యాదు మేరకు నందగీతా సారథిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు

రక్తదానం

ప్రజాశక్తి-గుడివాడ : అత్యవసర పరిస్థితుల్లో పట్టణానికి చెందిన ఓ మహిళకు అపరేషన్ నిమిత్తం కావలసిన రక్తాన్ని అందించిన జనసేన సైనికుడు తేనెల ప్రభు అభి నందనీయుడని జనసేన నాయకుడు డా॥మాచర్ల రామ కృష్ణ(ఆర్.కె) అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో పట్టణానిక చెందిన ఓ మహిళకు రక్త అవసరం అవడంతో ఫోనులో సంప్రదించగా తేనెల ప్రభు రక్తదానం చేశారన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :ఆంధ్ర రాష్ట్రం అభివద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని నమ్మి భారతీయ జనతా పార్టీ మాజీ నాయకులు 6,7 డివిజనల్ నుండి మహేష్,నూకల శేషయ్య నాయుడు మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు. వారిరువురికి రవీంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం సీనియర్ నాయకులు గొర్రె గోపి చంద్ , పల్లపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-గన్నవరం : వైద్యపరంగా పేదలకు ఏ విధమైన సహకారం కావాలన్నా ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కలిస్తే చేయూత లభిస్తుందని ఎంపీపీ అనగాని రవి అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం చిక్కవరం గ్రామంలో సర్పంచ్ అన్నే లక్ష్మణరావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగింది. వైద్య శిబిరాన్ని అనగాని రవి ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో ఎంతో మందికి వైద్య సహాయం కింద లక్షల రూపాయలు అందజే స్తున్నట్టు తెలిపారు. అనంతరం జరిగిన వైద్య శిబిరంలో 450 మందికి వైద్యులు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జడ్పిటిసి ఎలిజబెత్ రాణి, ఎంపీడీవో సత్య కుమార్, బీబీ గూడెం సొసైటీ అధ్యక్షులు బోయపాటి మురళీకష్ణ, అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు అన్నారు. పెనమలూరు మండలం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో కార్మిక నగర్ 2వ సచివాలయం వద్ద శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథిలతో కలిసి పరిశీలించి రోగులకు ఉచిత మందులు అందజేశారు. వైయస్సార్ తాడిగడప మున్సి పల్

చిక్కవరంలో శిబిరం ప్రారంభిస్తున్న ఎంపీపీ

కమిషనర్ డాక్టర్. ఎన్. ప్రకాశ రావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జె. గీతా బాయి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు** : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం పెడన మండలం జింజేరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ రాజులపాటి వాణీ, పెడన ఎంపిడిఓ వి.రెడ్డయ్య, తహసిల్దారు పి.మధుసూదనరావు, సర్పంచులు వేముల సత్యనారాయణ, జక్కుల నరసింహ, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటింటికి వైద్య అందిస్తున్నట్లు పమిడిముక్కల ఎండిఒ విఠల్ పాల్ అన్నారు. మండలంలోని అగ్ని పర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిపర్రు గ్రామ సర్పంచ్ కోట మణిరాజ్, కొడమంచిలి మహేష్ పాల్గొన్నారు .

లారీ డ్రైవర్‌కు జైలు

ప్రజాశక్తి-గన్నవరం : లారీని నిర్లక్ష్యంగా నడిపి వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్ కు ఆరు నెలలు జైలు శిక్ష, జరిమానా విధింస్తూ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు చెప్పారు. 2018 లో గన్న వరం మండలం కేసరపల్లి జంక్షన్ లో షేక్ భాషాను లారీ ఢీకొనగా అతను అక్కడికక్కడే మతి చెందాడు. ఈ కేసులో నిందితుడైన లారీ డ్రైవర్ కష్ణ సాహెూ పై గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు పూర్తి చేసి, ముద్దాయిపై అదనపు మేజిస్ట్రేట్ కోర్ట్ లో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు లో విచారణ చేసిన న్యాయస్థానం ముద్దాయి పై నేరం నిరూపణ కావడంతో లారీ డ్రైవర్‌కు 6 నెలల జైలుశిక్ష, 10000 రూ. జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా 2 నెలల జైలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు. కోర్ట్ నందు గన్నవరం పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు.

మట్టిఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల : మంటాడ గ్రామగహ సారథి పిన్నెండ్ల వెంకటప్ప మరణం తీరనిలోటు అని మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ అన్నారు. శుక్రవారం మృతుడి కుటుంబానికి సానుభూతిని తెలియజేసి ప్రభుత్వం ద్వారా పదివేల రూపాయలు మట్టి ఖర్చులు అందజేశారు. వైయస్సార్ బీమా పథకం ద్వారా లక్ష రూపాయలను త్వరలో ఎంఎల్ఏ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నేరుగా లక్ష్మి, కూడబోయిన కోటేశ్వరరావు, దారపు రమాదేవి కంబపు లక్ష్మయ్య పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి- ఘంటసాల : పాడిరైతుల సంక్షేమమే కృష్ణా మిల్క్ యూనియన్ ధ్యేయమని చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. మండల పరిధిలోని చిట్టూర్పు ఎంపిఎ నందు శు క్రవారం 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలన్న ఆలోచనతో కష్ణా మిల్క్ యూనియన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రైతులు వాటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 60 వేల విలువ చేసే ప్రోత్సాహక బహుమతులను 80 మంది పాడి రైతులకు అంద జేశారు. సంఘ అధ్యక్షులు దాసరి ప్రభు కుమార్, కష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, గుత్తికొండ వరప్రసాద్, పరుచూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

పూజలు నిర్వహిస్తున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ : దసరా శరన్నవరాత్రి ఉత్సవా లలో భాగంగా అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం రోజు సరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మ వారిని తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గుడివాడ 30వ వార్డు ధనియాల పేట కొత్త కాలనీలో శ్రీ లక్ష్మీ కనకదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు వెనిగండ్ల రాము అమ్మవారిని దర్శించుకున్నారు. సరస్వతి కఠాక్షం కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న చిన్నారులకు వెనిగండ్ల పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులంతా విద్యాబుద్ధులు అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మజ్జాడ నాగరాజు , తెలుగుదేశం పార్టీ మచిలీ పట్నం పార్లమెంటరీ సోషల్ మీడియా కన్వీనర్ అసిలేటి నిర్మల, కడియాల గణేష్ తదితర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులలో భాగముగా ఆరవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ శ్రీ సరస్వతీ దేవిగా (మూలా నక్షత్రం) అలంకరణ రూపములో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అనంతరం శ్రీ అమ్మవారికి నిత్యార్చన, సహస్ర కుంకుమార్చన, విద్యాభివద్ధికి శ్రీ సరస్వతీ మూలమంత్ర హవనములు జరిగాయి. ఉదయం 10 గంటల నుండి సుమారు 500ల మంది విద్యార్థిని, విద్యార్థులచే సాముహిక సరస్వతీ పూజ నిర్వహించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు శ్రీ అమ్మవారి వద్ద పూజ చేసిన పుస్తకము,పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు దంపతులు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శేషం వీర వెంకట కష్ణ మూర్తి దంపతులు, సభ్యులు పామర్తి వెంకట స్వామి దంపతులు, కొమ్మనబోయిన రవి శంకర్ , వల్లూరు వెంకటరావు, బాడిగ లీలా సౌజన్య , నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ అందజేశారు.

సరస్వతీదేవిగా దుర్గమ్మ దర్శనం

ప్రజాశక్తి-గన్నవరం : పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మీ తిరు పతమ్మ ఆల యంలో జరుగు తున్న దసరా ఉత్స వాలలో భాగంగా శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనం ఇచ్చారు. జాస్తి ఫణి శేఖర దంపతులు, రామ్మోహన్రావు దంప తులు విశేష కార్యక్ర మాలు నిర్వహిం చారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. 500 మందికి అన్న సమారాధన గావించారు. జాస్తి శ్రీధర్‌రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

పూజలు చేస్తున్న జాస్తి ఫణి శేఖర దంపతులు

క్యూలైన్లన్నీ కిటకిట

చిట్టినగర్ దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరిస్తున్న చిన్నారులకు మెమెంటో, సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆలయ కోశాధికారి పిళ్ళా శ్రీను

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా ఉత్సవాల ఆరవరోజైన శుక్రవారం శ్రీ సరస్వతి దేవి అలంకారంతో యాత్రికులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని ఏలూరు జైలు సూపరింటెండెంట్ స్వామి దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం పాలకవర్గం స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవిని కనులారా చూడాలని భక్తి భావంతో తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు, ముఖ్యంగా మహిళలు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదికపై నిత్యం సాయంత్రం వేళల్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి చక్కటి ఆదరణ లభిస్తోందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని దేవస్థానం తరపున ఉచితరీతిన సత్కరించి బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు వారు వివరించారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు, భోగవల్లి శ్రీధర్ ,పోతిన వెంకట ధర్మారావు, బంక హనుమంతరావు, బెవర సాయి సుధాకర్, పణుకు రమ, పిళ్ళా విజయ్ కుమార్, గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

రద్దీ దృష్ట్యా ఘాట్ రోడ్డుపైకి వాహనాలు నిలిపివేత

శ్రీ అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం శ్రీ సరస్వతీ దేవిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో కుటుంబ సభ్యులతో పాటు వారి పిల్లలతో సహ ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. అయితే వినాయకుని గుడి వద్ద నుండి ఇంద్రకీలాద్రిపైకి చేరుకుని దర్శనం చేసుకోవాలంటే సుమారు మూడు గంటల నుంచి నాలుగు గంటలు పాటు పడుతోందని క్యూ లైన్లలో వున్న భక్తులు తెలిపారు. అదే కుమ్మరిపాలెం వైపు నుంచి ఏర్పాటు చేసిన క్యూ లైను ద్వారా సుమారు గంటన్నర లోపు దర్శనం అవుతోందని భక్తులు చెబుతున్నారు. మూలానక్షత్రం కావటంతో భక్తుల రద్దీ దృష్ట్యా శుక్రవారం విఐపిల బస్సులు, కార్లు అలాగే మీడియా కార్లు, ద్విచక్ర వాహనాలు ఏవీ ఘాట్ రోడ్డులోకి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. కొండపైకి అనుమతి లేకపోవటంతో వికలాంగులు, వృద్ధులు అమ్మవారి దర్శనానికి నోచుకోలేదు.

దసరా శరన్నవరాత్రుల్లో విశేష పుణ్యదినమైన మూలా నక్షత్రం రోజైన శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సరస్వతి దేవి అవతారంలో ఇంద్రకీలాద్రిపై భక్తులకు దర్శనమిస్తున్న కనకదుర్గమ్మ అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి తాడేపల్లి నివాసం నుండి మధ్యాహ్నం 3.40 గంటలకు ఇంద్రకీలాద్రిపైకి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయ వస్త్రధారణతో పట్టు వస్త్రాలను, పసుపు కుంకుమలను అమ్మవారికి సమర్పించారు.

అర్ధరాత్రి నుంచే క్యూ లైన్లను పరిశీలించిన కలెక్టర్, సిపి :

శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట నుంచే క్యూ లైనులో సందర్శకులు వేచివున్నారు. దీంతో వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు తెల్లవారుజామునే ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు, సిపి కాంతి రాణా టాటా క్యూలైన్లు పరిశీలించారు.

దర్శనానికి వచ్చిన యాత్రికులు

శ్రీ సరస్వతీ దేవిని దర్శించుకున్న ప్రముఖులు :

దసరా ఉత్సవాల ఆరో రోజు శుక్రవారం మూలా నక్షత్రం కావటంలో శ్రీ దుర్గమ్మ శ్రీ సరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు. ఈ నేపథ్యంలో అమ్మవారి దర్శనార్థం మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, వైసిపి తూర్పు ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ దర్శనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడిలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం దుర్గాష్టమిని పురస్కరించుకుని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమివ్వనున్నారు.

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఇఒ

మల్లెపూలతో అలంకరణ

ప్రజాశక్తి - మైలవరం : దేవీ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరువూరు రోడ్‌లోని శ్రీ పాండురంగ రుక్మిణి సమేత ఆలయంలో ఉన్న అమ్మవారిని 25 కేజీల మల్లె పూలతో అలంకరించారు. కేజీ మల్లెపూలు 600 ధర పలుకు తున్నాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అన్నపూర్ణా దేవి అలంకరణ... కంచికచర్లలో అన్నదానం...

కంచికచర్లలో సరస్వతీదేవి అలంకరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కంచికచర్లలో నవరాత్రి ఉత్సవాలు గురువారం ఆరో రోజు చేరాయి. స్థానిక జుజ్జూరు రోడ్డులో విశ్వశాంతి మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవతా విగ్రహాన్ని, వసంత కాలనీ, పశువుల ఆస్పత్రి రోడ్డు, హనుమాన్ పేట తదితర చోట్ల ఏర్పాటు చేసిన విగ్రహాలను సరస్వతి దేవిగా అలంకరించారు. పశువుల ఆసుపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహానికి నిమ్మకాయలతో పూజలు చేశారు. వసంత కాలనీ లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద అన్నదానం నిర్వహించారు. దేవతా విగ్రహాలు వద్ద రాత్రి సమయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, పూలతో బతుకమ్మ ఆటలు నిర్వహించారు. స్థానిక మహాలక్ష్మి దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, శివాలయం తదితర దేవాలయాల్లో విగ్రహాలను అలంకరించి పూజలు చేశారు. గొట్టుముక్కల, కీసర, పరిటాల, గని ఆత్కూరు, మొగులూరు, తదితర గ్రామాల్లో దేవాలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

దిన పంచాంగం ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దసరా శరన్నవరాత్రులు సందర్భంగా ఇంద్రకీలాద్రిపైకి చేరుకునే భక్తుల సౌకర్యార్థం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం రూపొందించిన ప్రత్యేక దిన పంచాంగాన్ని మీడియా పాయింట్ వద్ద దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ.. కమిషనర్ సత్యనారాయణ కలెక్టర్ ఎస్. డిల్లీరావు, పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ కెఎస్ రామారావు తదితరులతో కలిసి ఆవిష్కరించారు. తిథి, నక్షత్రం, అమత కాలం, వర్జ్యం తదితర వివరాలతో కూడిన ఈ పంచాంగం భక్తులకు ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు.

పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న దశ్యం

సరస్వతీ పూజానంతరం పెన్నులు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : దసరా శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం ఆరోరోజు చదువుల తల్లి సరస్వతి దేవి పూజను పురస్కరించుకొని ఎన్ ఎస్ ఆర్ ఛారిటబుల్ సొసైటీ నందిగామ వారు వారి కార్యాలయంలో 50 మంది విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ ప్రకాష్ నందిరాజు, సెక్రటరీ రాజా హనుమంతరావు, ట్రెజరర్ కల్పన, వ్యవస్థాపక అధ్యక్షులు నందిరాజు నాగలక్ష్మి దేవి, సభ్యులు మూర్తి, మేఘన తదితరులు పాల్గొన్నారు.

మాగల్లు గ్రామంలో అన్నదానం

నందిగామ మండలం మాగల్లు గ్రామంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. గ్రామంలో ఒకటవ వార్డులో శ్రీ మహా కనకదుర్గ అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, శోభారాణి పట్టు వస్త్రాలు సమర్పించారు. జై దుర్గ భవాని కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో జై దుర్గా భవాని కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, వైసిపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దుర్గా నగర్ దుర్గగుడిలో జడ్జి, ఎంఎల్ఎ పూజలు

మూల నక్షత్రం సందర్భంగా నందిగామ 16వ వార్డు దుర్గా నగర్‌లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాత్రి నందిగామ 16వ అదనపు న్యాయస్థానం ఎన్టీఆర్ జిల్లా జడ్జి శ్రీనివాసరావు, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహరావు కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్ రావు జిల్లా జడ్జి శ్రీనివాసరావును ప్రత్యేకంగా సన్మానించి సత్కరించారు. ఆలయ కమిటీ పెద్దలు తోట అంజారావు, మన బోతుల శ్రీరామ స్వాగతం పలికారు. వైస్ చైర్మన్ పాకాల పార్టీ కిరణ్, నాయకులు ఓర్సు జ్వాల, అచ్చి చిన్నబాబులు పాల్గొన్నారు.



దుర్గానగర్‌లో పూజలు నిర్వహిస్తున్న జిల్లా జడ్జి శ్రీనివాసరావు, ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు

వెయ్యి దీపాల సమర్పణ

నోటు పుస్తకాలు అందుకున్న పిల్లలతో గయాజుద్దీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా భవానీపురం కరకట్ట సౌత్ వద్ద ఉన్న శ్రీ దుర్గా భవానీ దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్, మైనార్టీ నాయకులు షేక్ గయాజుద్దీన్ (ఐజా) దేవస్థానానికి వెళ్ళి శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులైన రేలంగి బుజ్జి, జి.గణేష్ ,దుర్గారావు తదితరులు గయాజుద్దీన్‌ను ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెయ్యి దీపాలను దేవస్థానానికి గయాజుద్దీన్ చేతుల మీదుగా సమర్పించారు. దసరా ఉత్సవాల సందర్భంగా మహిళలకు పసుపు కుంకుమ, విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆలమూరు సాంబశివరావు, టి .మైనర్ బాబు, అబ్దుల్ మున్నా, మనోజ్, సాయి కృష్ణ పాల్గొన్నారు.

కుంకుమ పూజ సమర్పణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు గ్రామంలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించు చుకొని ప్రతి ఏడాది అమ్మవారికి పట్టు వస్త్రాలు పసుపు, కుంకుమ సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి మేళతాళాలతో కోలాటాలతో బతుకమ్మ నుంచి పట్టువస్త్రాల వరకు సంప్రదాయం ప్రకారం చిల్లకల్లు వడ్డెర కమిటీ వారు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి మండపంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. సంస్కృతి సాంప్రదా యాలను ముందు తరానికి అందించవలసిన బాధ్యత ఈ తరంపై ఉందని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 5 వ రోజు శుక్రవారం స్థానిక శేషాచల వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో విజేతలకు బహుమతి ప్రధానం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్కృతిని ప్రతిబింబిస్తూ పలు పూలతో అలంకరించిన బతుకమ్మలకు ఈ బహుమతులు ఇవ్వటం జరిగిందని తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుల దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భగవద్రామానుజ గోష్ఠి సభ్యులు, సీతారామపురం మహిళలు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కుంకుమార్చన చేసిన కనకదుర్గమ్మ

నెర్రలిచ్చిన పొలాలు

నీరులేక నెర్రలిచ్చిన పంట పొలాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని పలు గ్రామాల్లో సాగునీరు అందగా పంట భూములు భీడులిచ్చాయి. మండలంలోని వేమవరం, వడ్లమన్నాడు, ఉల్లవపూడి, గాదేపూడి, రెడ్డిపాలెం, గ్రామాల వరి పంట భూములు సుమారు 1500 ఎకరాలు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు సాగునీరు అందించేలా సంబంధిత అధికారుల ద్వారా సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఇరిగేషన్ ఆఫీస్ వద్దకు శుక్రవారం టిడిపి పార్టీ నాయకులు, రైతులు వెళ్లి అధికారులను కలిసి తమ సమస్యలను వివరించారు.

పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలి

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ : వరి పంటకు సాగునీరందించపోవడం వైసీపీ ప్రభుత్వం వైఫల్యమని తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. సిరివాడ, తిప్పనగుంట గ్రామాల్లో శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో సాగునీరు అందించి వ్యవసాయ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సాగునీరందక భూములు నెర్రలిస్తున్నాయని, వరిపంట కూడా మెవదలు దగ్గర ఎండిపోతోందని రైతులు అవుతు నాగిరెడ్డి, కూరపాటి నాగేశ్వరరావు పనలు విడదీసి చూపించారు. ఇలాగే కొనసాగితే పెట్టుబడి రాకపోగా ఆర్థికంగా రైతులకు సమస్యలు వసాయన్నారు. సాగుకు అవసరమైన పరిణామంలో సాగునీరు వదలని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అబోతుల పెద్దిరాజు, మండల అప్పారావు రైతులు పాల్గొన్నారు.

మేయర్ తీరు ఆక్షేపణీయం : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్టణం నగరపాలక సంస్థ అధికారులు, మేయర్ తీరు ఆక్షేపణీయంగా ఉందని, కనీసం అధికారిక కార్యక్రమాలకు కూడా కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వడం లేదని టిడిపి కార్పొరేటర్లు మునిసిపల్ ఉప ప్రతిపక్ష నేత అన్నం ఆనంద్ , కార్పొరేటర్, రాష్ట్ర బీసీ సూర్య బలిజ సాధికార కన్వీనర్ రాళ్ల కొట్టు రాము, కార్పొరేటర్, తెలుగు దేశం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షురాలు దేవంపల్లి, అనిత, కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నగర మేయర్ పర్యటనపై కూడా సమాచారం ఇవ్వడం లేదని, ఇదేమని ప్రశ్నిస్తే కమిషనర్ చూస్తాం, చేస్తాం అని సమాధానం ఇస్తున్నారన్నారు. ఏ రాజ్యాంగ పదవులు లేనివారిని పక్కన పెట్టుకుని అధికార కార్యక్రమాలు చేస్తున్నారని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న మేయర్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అలాగే రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం దళిత ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పరిపాలన చేస్తున్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజేష్ అన్నారు. ప్రభుత్వాల తీరుకు నిరసనగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్ ప్లాన్ చట్టాన్ని తిలోదకాలిచ్చి ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ఎక్కడ భర్తీ చేయట్లేదని, ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటు వ్యక్తులకు కట్టబడుతుందన్నారు. లౌకిక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని దేశవ్యాప్తంగా దళితులపై దాడులు తీవ్రతరమైన మరియు ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల తర్వాత మన రాష్ట్రం ఉండటం ఆందోళన కలిగించే అంశం అన్నారు. దళితులకు భూ పంపిణీ చేయాల్సిన న భూ చట్టాలను 9/77 అసైన్డ్ చట్టాలను కాలరాశి దళితులకు భూమి లేకుండా చేస్తున్నరన్నారు. భూస్వాములు ఆక్రమంలో ఉన్న భూమిని తీసుకుని ప్రజలకు పంచాలని అసైన్డ్ కట్ట సవరణ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు కేటాయించాలని,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని దానిలో దళిత సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలనిరాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ దాడులు హత్యలు స్త్రీల అత్యాచార్యుల కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బుర్రె రాజు, పట్టణ కెవిపిఎస్ అధ్యక్షులు మిర్యాల ఆనంద్ బెనర్జీ, పట్టణ కమిటీ సభ్యులు శరత్ బాబు ,సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్ జయ రావు తదితరులు పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గూడూరు : ఖరీఫ్ సాగు తుదిదశకు చేరుకుందని ప్రస్తుతం పాలుపోసుకునే దశలో ఉన్న పరిస్థితిలో వరి సాగు చేసే రైతులు అప్రమత్తంగా వుండాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్ పద్మావతి రైతులకు సూచించారు. శుక్రవారం గూడూరు మండలం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆ శాఖ సిబ్బంది, డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లో ఈ క్రాఫ్, ఈ కె వై సి నమోదు ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వరి పంట పాలుపోసుకునే దశలో వుందని వరిచేలలో నీరు పుష్కలంగా ఉండేలా చూడాలని రైతులకు తెలిపారు. రైతులు కూడా విచ్చలవిడి గా క్రిమి సంహారక మందులు వాడకుండా వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి డీలరు తమ షాపు లో మందుల ధరల పట్టిక పెట్టాలని, అధిక ధరలకు విక్రయించినట్లు తమ దష్టికి వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ సమావేశంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి వి శివప్రసాద్,వి ఏ ఏ లు, డీలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి కృష్ణనాయక్

ఇంధన పొదుపు అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇందన పొదుపు పాటిస్తూ సహజ వనరులను భవిష్యత్ తరాలకు అందించడం అందరు బాధ్యతగా గుర్తెరగాలని ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరు డి. కష్ణనాయక్ అన్నారు. డివిజన్ పరిధిలో ఉయ్యూరు, చల్లపల్లి, ఆవనిగడ్డ సబ్ డివిజన్ల విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం ఇందనపొదుపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యుత్ పొదుపుకు చేపట్టవలసిన పద్ధతులు, మెళకువలు ఈ సందర్భంగా తెలియజేశారు. చౌకగా పొందే సోలార్ పవర్, విండ్ పవర్లపై అవగాహన కల్పించారు. సహజ వనరుల లభ్యత తగ్గుముఖం పడుతున్న పరిస్థితుల్లో దేశ ఆర్థికాభివద్ధి, ప్రగతికి మూలమైన ఇందనాన్ని ఆదాచేయాల్సిన అవసరాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి ఇందన పరిరక్షణ చట్టం అమలుచేసున్నా యన్నారు. ఈ సందర్భంగా ఇందనపొదుపు, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయిం చారు. ఉయ్యూరు డిఈఈ రామకష్ణ, చల్లపల్లి డీఈఈ పులి నాగేశ్వరరావు, అవనిగడ్డ ఏఈ వెంకటేశ్వరరావు, ఉయ్యూరు ఏఈ జె.నాగమల్లేశ్వరరావు, రూరల్ ఏఈ సత్యనారాయణ, ఏఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీమా చెల్లింపుల్లో జాప్యం

- రెండేళ్లుగా అందని వైఎస్సార్ బీమా
- కృష్ణాజిల్లాలో 144 క్లయిమ్‌లు పెండింగ్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: కొన్ని ప్రయివేటు బీమా కంపెనీలు ప్రీమియం కట్టించుకోవడంపై చూపిన శ్రద్ధ క్లయిమ్‌ల చెల్లింపులపై చూపడం లేదు. సాకులు చెప్పి మృతుల కుటుంబాలకు క్లయిమ్‌లు ఎగ్గొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయనే విమర్శలు వినవస్తున్నాయి. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వైఎస్సార్ బీమా క్లయిమ్‌లు చెల్లించకుండా ప్రయివేటు బీమా సంస్థ అత్యధికంగా పెండింగ్‌లో పెట్టడమే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. కృష్ణాజిల్లాలో 122 మంది మృతికి సంబంధించి రెండేళ్లుగా బాధిత కుటుంబ సభ్యులు కార్మిక శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వివిధ సాకులు చూపి బీమా తిరస్కరిస్తున్న యూనివర్సల్ సోంప్ ఇన్సూరెన్స్ కంపెనీపై కార్మిక శాఖ అధికారులు తాజాగా అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

2021 జూలై ఒకటి నుంచి 2022 జులై 30వ తేదీ వరకు వైఎస్సార్ బీమా పథకం ప్రీమియంగా యూనివర్సల్ సోంప్ ఇన్సూరెన్స్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.144 కోట్లు చెల్లించింది. కుటుంబానికి ఆసరాగా ఉండే 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల్లోపు వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం చెల్లించాలి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో బీమా ప్రీమియం తీసుకున్న ప్రయివేటు కంపెనీ వివిధ సాకులు చూపుతూ ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు పరిహారం అందించడానికి తిరస్కరించింది. జిల్లాలో కరెంట్ షాక్‌తో మరణించిన ఓ వ్యక్తికి సంబంధించి సరైన జాగ్రత్తలు పాటించకుండా స్విచ్ వేసే ప్రయత్నం చేశారని, చెరువులో మునిగిన వ్యక్తికి సంబంధించి కావాలని మునిగారని ఇలా రకరకాల సాకులు చెపుతూ జిల్లాలో 122 మంది క్లయిమ్‌లు తిరస్కరించింది. ఇలా ఈ కంపెనీ జిల్లాలో తిరస్కరించిన క్లయిమ్‌ల విలువ మొత్తం రూ. 6.10 కోట్లు ఉంది. ఇంటి యజమాని అకస్మాత్తుగా మృతిచెందితే ఆ కుటుంబాలు వీధిన పడకూడదనే ఉద్దేశంతో 2016 సంవత్సరంలో ప్రభుత్వం చంద్రన్న బీమా పథకాన్ని తీసుకువచ్చింది. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ పథకాన్ని వైఎస్సార్ బీమాగా పేరు మార్చారు. 18 నుంచి 70 సంవత్సరాలలోపు వ్యక్తులు మృతిచెందినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా ఈ పథకం ద్వారా రూ.5 లక్షలు, పాక్షిక అంగవైకల్యం కలిగితే రూ.2.5 లక్షలు చెల్లించాలి. అయితే 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రయివేటు కంపెనీ క్లయిమ్‌లు చెల్లింపులు సరిగా చేయకపోవడం ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించింది. ఈ క్రమంలోనే గత ఏడాది ప్రభుత్వ బీమా సంస్థ ఓరియంటల్ బీమా కంపెనీకి ప్రీమియం చెల్లించింది. ఈ కంపెనీ క్లయిమ్‌ల పరిష్కారంలోనూ జాప్యం జరుగుతోంది. జిల్లాలో 80 క్లయిమ్‌లు ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వమే నేరుగా బీమా సాయాన్ని బాధిత కుటుంబాలకు అందించాలని నిర్ణయించింది.

ప్రజలకు తప్పని ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-విజయవాడ : కృష్ణలంక పరిధిలో ప్రతి ఐదు నిమిషాలకు ట్రాఫిక్ స్తంభిస్తుంది. దీంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శుక్రవారం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించడానికి మధ్యాహ్నం 3.40 గంటలకు ఇంద్రకీలాద్రిపైకి చేరుకున్నారు. ఈ పేరుతో ఉదయం నుంచే ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ పేరుతో ఆంక్షలు విధించారు. దీంతో ఆయా ప్రధాన జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోయి స్థానిక ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. ఈ ఐదారు రోజుల నుంచి ప్రధాన రహదారిపై ఏ నిమిషం ఎక్కడ వాహనాలు ఆగుతాయోననే ఆందోళనను స్థానిక నివాసులతో పాటు వాహన దారుల్లో నెలకొంది. నగర పరిధిలో వారధి దగ్గర నుంచి గుంటూరు బస్‌లు ఆగే ప్రదేశం, సత్యం హోటల్, పోలీసు స్టేషన్ సెంటర్, బస్‌స్టాండ్ ఎదురు ప్రధాన కూడలి, రైల్వే అండర్ బ్రిడ్జి, రాజీవ్‌గాంధీపార్కు, ఫ్లైఓవర్ దిగువన టెంపుల్ ఏరియా, కుమ్మరిపాలెం సెంటర్, స్వాతి థియోటర్ తదితర ఏరియాల్లో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. ఫ్లైఓవర్ దిగువన (రాజీవ్‌గాంధీపార్కు సమీప- కృష్ణవేణిఘాట్‌వైపు) శనీశ్వరాలయం వైపు, విఎంసి వైపు వెళ్లే పాదచారులను, దేవస్థానం పాస్‌లున్న వారి వాహనాలను మాత్రమే పోలీసులు అనుమతిస్తున్నందున, ఈ పాయింట్‌లో కూడా రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోతోంది. కృష్ణలంక నేషనల్ హైవేపై ప్రతి ఐదు నిమిషాలకు ఒక సారి నిలిచిపోతున్న ట్రాఫిక్‌ను గమనంలో ఉంచుకుంటే... మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనదారులకు అవగాహన కల్పించడం, రద్దీ పెరిగే ప్రధాన కూడళ్ల పాయింట్‌లో అదనపు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయడం, ఎప్పటికప్పుడు వాహనాలు నిలబడిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఉత్సవాలు ప్రారంభమై ఆరు రోజులు అయినా...కృష్ణలంక హైవేపై ట్రాఫిక్ కష్టాలు స్థానిక ప్రజలతో పాటు వాహనదారులకు తప్పడం లేదనే విమర్శ వినిపిస్తుంది. మూలానక్షత్రం రోజు (శుక్రవారం)న యాత్రికులు అధిక సంఖ్యలో రావడంతో వాహనాల సంఖ్య కూడా పెరిగిపోయాయి. దీనివల్ల కృష్ణలంక హైవేపై ట్రాఫిక్ పెరిగిపోయి ఈ ప్రాంత ప్రజలు, వాహనదారులకు తీవ్ర కష్టాలే ఎదురయ్యాయి. మరొక వైపున చీకటిపడిన తరువాత కూడా కృష్ణలంక హైవేపే లైట్లు వేయకపోవడం, అలాగే ఫ్లైఓవర్‌పై కూడా అక్కడక్కడ లైట్లు పాడయిపోవడం కారణంతో చీకటిమయంగా తయారయింది. వీటిని బాగు చేయించే నాధుడే కనిపించడం లేదు. నేషనల్ హైవే అధారిటీ కానీ, పోలీసులు, పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికయినా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నిలిచిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఈ ప్రాంత ప్రజల ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలని స్థానిక కృష్ణలంక వాసులు, యాత్రికులు కోరుతున్నారు.

వంద మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో డాక్టర్ కాకాని ఆదిలక్ష్మి 79వ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మరియు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 100 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ వై పి సి ప్రసాద్, వల్లభనేని సుబ్బారావు చౌదరి , పోలవరపు వెంకటరావు, బాపయ్య చౌదరి పాల్గొన్నారు.

యాత్రికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: దుర్గమ్మ దర్శనానికి సామాన్య యాత్రికులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఆలయ దిగువన యాత్రికులకు కల్పిస్తున్న సదుపాయాలను కమిషనర్ పరిశీలించారు. యాత్రికుల రద్దీని క్రమ పద్ధతిలో నియంత్రించేందుకు క్యూలైన్ లో ఉన్న భక్తుల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం కోసం అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేస్తూ కొండ పైకి చేరారు. మరుగుదొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూ లైన్‌లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. నిరంతరం క్యూలైన్లలో ఉన్న భక్తులకు త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.దసరా ఉత్సవాలకు సంబంధించి దుర్గాష్టమి విజయదసమి రోజున అధిక మొత్తంలో భక్తులు వచ్చుటకు అవకాశం ఉన్నందున అధికారులకు దిశనిర్దేశాలు ఇస్తూ అధికారులు అందరు వారికీ కేటాయించిన ప్రదేశాలలో నిరంతర పర్యవేక్షణలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. విధినిర్వహణలో ప్రతి ఒక్కరు విధిగా నిభందనలు పాటించేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

సీతమ్మ వారిపాదాలు, శనీశ్వర స్వామి ఆలయం, దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్, భవానిపురం పున్నమి ఘాట్ పలు స్నానఘాట్ల ను శుక్రవారం ఉదయం కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , సిబ్బంది తో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీని దష్టిలో ఉంచుకుని ఘాట్లో పారిశుధ్యాన్ని నిర్వహించేందుకు నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ వారు కష్ణవేణిఘాట్లో కన్వేయర్ బెల్ట్ ను ఏర్పాటు చేశారు. కన్వేయర్ బెల్ట్ ను పరిశీలించి కన్వేయర్ బెల్ట్ చుట్టూ బ్యారిగేట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను సూచించారు.వేడుకల చివరి రోజుల్లో అధిక సంఖ్యలో భవానీలు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వీరందరూ ఘాట్ సమీపంలో ఏర్పాటు చేసిన కేశఖండన శాలలో మొక్కులు చెల్లించుకుని ఘాట్లో స్నానాలకు తరలివస్తారు. ఇలా వచ్చిన వారు దీక్షా వస్త్రాలను ఘాట్లో వేస్తుంటారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశంతోపాటు వస్త్రాల తొలగింపు పారిశుద్ధ్య సిబ్బందికి ఇబ్బందిగా మారుతోంది. దీనిని దష్టిలో ఉంచుకుని నగరపాలక సంస్థ ఈ ఏడాది ఘాట్ కన్వేయర్ బెల్టును ఏర్పాటు చేశారు. ఘాట్లో విడిచిన దీక్షా వస్త్రాలను సిబ్బంది సేకరించి వాటిని బెల్ట్ మీదకు చేరుస్తారు. బెల్ట్ చివరన ఏర్పాటు చేసిన వాహనాల్లోకి వస్త్రాలను నింపి తరలిస్తారు. దీంతో ఘాట్లో పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వర్తించడంతో పాటు సిబ్బందికి ప్రయాస తగ్గుతుందని కమిషనర్ అన్నారు. ఈ పర్యటనలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పి.రత్నావళి, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, హెల్త్ ఆఫీసర్-3 ఇక్బాల్ హుస్సేన్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అమెజాన్ పేతో ప్రయోజనాలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ : పండుగల సీజన్ సందర్భంగా అమెజాన్ పే యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఎస్.రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తేజభరితమైన చెల్లింపు ఆఫర్స్ వాడటం ద్వారా అదనపు విలువలను పొందడంతో పాటు భారీగా ఆదా చేయవచ్చని తెలిపారు. అమెజాన్ పే ద్వారా అత్యంత విజయవంతమైన, ఆనందకరమైన చెల్లింపు అనుభవాన్ని కలిగి ఉండేవిధంగా యాప్‌ను రూపందించారన్నారు. అమెజాన్ పే యాప్ ద్వారా బ్యాంకు డిస్కౌంట్స్‌తో పాటు, క్యాష్ బ్యాక్ ఆఫర్స్, చెల్లించే ప్రతిసారి సంపాదించవచ్చని తెలిపారు. వీటితో పాటు అన్ లిమిటెడ్ రివార్డులు వస్తాయన్నారు.

రేపు 'దసరా కలిసుందాం రా'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జీ తెలుగు ఛానల్‌లో ఈ నెల 22వ తేదీన దసరా కలిసుందాం రా పేరుతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఛానల్ ప్రతినిధి కె.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని ఛానల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు మన సంస్కృతిని తెలియచేసేలా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

వచ్చే నెల 26న అంబేద్కర్ విగ్రహం ప్రారంభం

స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక స్వరాజ్ మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న అంబేద్కర్ విగ్రహం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నదన్నారు. ప్రతిరోజూ దాదాపుగా 500 మంది పైగా కార్మికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం స్మృతి వనం పనులను చేస్తున్నారన్నారు.రూ. 400 కోట్లతో నిర్మించే అతిపెద్ద విగ్రహ నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. పిడబ్ల్యుడి గ్రౌండ్స్ చుట్టూ ఉన్న ప్రదేశాలను, పుట్‌పాత్‌లను మరింత అందంగా బ్యూటిఫికేషన్ చేయాలనీ సంబంధిత అధికారులకు పలు ఆదేశించామన్నారు. ప్రహరీ, లైటింగ్, గ్రానైట్, పాత్వే, వాటర్ ఫౌంటైన్, వెహికల్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, సుందరీకరణ తదితర పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాష్ట్రం నుండే కాకుండా దేశ వ్యాప్తంగా సందర్శకులు అంబేద్కర్ విగ్రహ స్మృతి వనాన్ని సందర్శించేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతిరోజూ దాదాపు వేలాదిమంది పర్యాటకులతో అతిపెద్ద పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుకొని చరిత్ర పుటల్లో ఒక పేజీలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. విగ్రహం పూర్తి చేసి నవంబర్ 26న రాష్ట్ర సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జాతికి అంకితం చేసేందుకు సిద్ధం చేస్తున్నట్లు చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి తెలిపారు. పగలు, రాత్రి సమయాల్లో సైతం పనులను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పనుల వేగం పెంచుతున్నారన్నారు. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ సీతారాం, డిప్యూటీ జోనల్ మేనేజర్ రహీమ్, కెపిసి ప్రాజెక్టు డైరెక్టర్ పి. వాసుదేవరావు. ప్రాజెక్ట్ మేనేజర్లు కె. కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE -CUM- ASSISTANT SESSIONS JUDGE :: AT BHADRADRI KOTHAGUDEM

I.P.No.11/2021

Between:
Volla Suresh ... Petitioner
AND
Damma Srinu and others
... Respondents

To,
Kurmu Naidu Olipalli, R/o. Sivalayam Street, 1 Town, Vijayawada, Krishna District-520002. Respondant No-2.

పై నెంబరు పిటీషన్‌లోని 2వ రెస్పాండెంట్ అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీరు ది.14-11-2023న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల పిటీషన్ మీకు పరోక్షముగా తీర్మానము చేయుదురు.

/// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ///

కునుకు రాజశేఖర్, పిటీషనర్ తరపున న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగర్, విజయవాడ-3

పేరు మార్పు

నేను ఐతంశెట్టి ఆదిశేషు దేవి W/o ఐతంశెట్టి శ్రీనివాసరావు, నివాసం : డోర్ నెం.25-2-5, గ్రౌండ్‌ఫ్లోర్, వాకమూడి వారి స్ట్రీట్, సీతన్నపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. ఆధార్ మరియు పాన్ కార్డు ప్రకారం నా పేరు ఐతంశెట్టి ఆదిశేషు దేవి. (ITHAMSETTI AADI SESHU DEVI) సర్టిఫికెట్ ప్రకారం ఐతంశెట్టి అదిశేషు దేవి (ITHAMSETTI ADI SESHU DEVI). ఇప్పుడు పాస్‌పోర్టు కొరకు ఆధార్ ప్రకారం ఐతంశెట్టి ఆదిశేషు దేవి (ITHAMSETTI AADI SESHU DEVI) గా మార్పు చేయటం జరిగింది.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

దాసరి హనుమంతు తండ్రి లచ్చయ్య (లేటు) వత్సవాయి మండలం దేచుపాలెం రెవిన్యూ పరిధిలో గల ఆర్.ఎస్ నెంబర్ 71/1 సుమారు ఎ 4.45 సెంట్లు కలిగిన భూమికి సంబంధించి ఆర్ ఓ ఆర్ డాక్యుమెంట్లు వత్సవాయి తహసిల్దార్ చే జారీ చేసినటువంటి డాక్యుమెంట్లు ఈనెల 5వ తేదీ దేచుపాలెం నుండి జగ్గయ్యపేట ఆటోలో వస్తుండగా జగ్గయ్యపేట సమీపంలోని ఎన్ ఎస్ పి ప్రాంతంలో డాక్యుమెంట్లు గల సంచి పోయింది. ఈ డాక్యుమెంట్లు దొరికిన వారు ఈ కింది అడ్రస్ కు ఇవ్వగలరు.

ఇట్లు
దాసరి నాగేశ్వరరావు తండ్రి హనుమంతు
ఇంటి నెంబర్: 6-684,
కాకాని నగర్, జగ్గయ్యపేట (పోస్టు, మండలం)
ఎన్టీఆర్ (జిల్లా). సెల్ నెంబర్ 94932 46733.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
శనివారం 21 అక్టోబర్ 2023

మచిలీపట్నంలో...

గుడివాడలో...

ఉయ్యూరులో...

ఒపిఎస్ కోరుతూ యుటిఎఫ్ దీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ఆంక్షలు నిర్బంధాల మధ్య ఓపిఎస్ అమలు సాధనకై పోరాటం చేస్తున్న ఉద్యోగ సంఘాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉయ్యూరు లోని శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన యుటిఎఫ్ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న నేటి ముఖ్యమంత్రి తన పాదయాత్రలో అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేస్తానని మాట ఇచ్చి మడమ తిప్పారని ఆయన విమర్శించారు. జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు కే శివ నాగేంద్రం, యుటిఎఫ్ తోట్లవల్లూరు, పమిడిముక్కల, కంకిపాడు, ఉయ్యూరు మండలాల ఉద్యోగ సంఘ నాయకులు పివి రమణ, ఎం శ్రీనివాసరావ, సిహెచ్ మైథిలి, ఎం విజయశ్రీ, బి హేమ కుమారి, పి అనూష, వి సునీత, అబ్దుల్ హబీబ్, వి ఇమ్మానుయేల్, సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిఐటియు మండల కార్యదర్శి సబ్జా బాలగంగాధర తిలక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తెల్లాకుల బాజీ బాబు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కె కొండబాబు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బందెల కనకారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవనంలో శుక్రవారం నిరవధిక దీక్ష ప్రారంభించారు. దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కేఏఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా అధ్యక్షులు బందెల కనకారావు సందర్శించి సంఘీభావం తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరిముల్లా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ శిబిరంలో ఉప్పాల నాంచారయ్య, చల్లపల్లి మండల యుటిఎఫ్ అధ్యక్షులు, బొందలపాటి వీర వేంకట నాగమల్లేశ్వ రరావు, కోశాధికారి వేముల మధుసూదన్ రావు, బి శివరామకష్ణ, అవనిగడ్డ యుటిఎఫ్ మండల కోశాధికారి, టి శ్రీనుబాబు అధ్యక్షులు నాగాయలంక, ఓలేటి రమేష్ కోశాధికారి ఘంటశాల పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ఆర్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు చేశారు. **ప్రజాశక్తి-గుడివాడ :** రాష్ట్ర సంఘం పిలుపు మేరకు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో పాత పెన్షన్ సాధనకై నిరవధిక నిరాహార దీక్షలను శుక్రవారం మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కష్ణా జిల్లా కార్యదర్శి టి. సీతారామయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నున్న ఆంజనేయులు, యుటిఎఫ్ నాయకులు నీలం ప్రభాకర్, లంకా నరేంద్ర, ఎ.వరలక్ష్మి, సిఐటియు నాయకుల ఆర్.సి.పి రెడ్డి, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో భగ్నం చేసిన పోలీసులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ కష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎంఎల్ సి బొడ్డు నాగేశ్వరావు ప్రారంభించిన నిరవధిక నిరాహార దీక్షలను పోలీసులు గురువారం అర్ధరాత్రి భగ్నం చేశారు. దీక్షలో కూర్చున్న యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. కనకారావుతో పాటు జిల్లాకార్యదర్శులు ఎన్.వెంకటేశ్వరరావు, టి. సీతా రామయ్య, అబ్దుల్ హబీబ్, ఎల్. సుభాషిణి, పెడన అధ్యక్షులు టి.పాపయ్య, బాపులపాడు సహధ్యక్షులు పి.జగతి, పెడన కార్యవర్గ సభ్యులు సిహెచ్. శ్రీనివా సరావులను పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసి బలవంతంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఈ సందర్భం గా బి.కానకరావు మాట్లాడుతూ తామేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని మాత్రమే అడుగు తున్నా మన్నారు. ఇచ్చిన హామీ అమలు చేయాలని శాంతియుతంగా నిరవదిక దీక్షలు చేస్తున్న యు టి ఎఫ్, నాయకులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు కె ఏ.ఉమామహేశ్వరరావు అన్నారు. అనం తరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దీక్షలను విరమింప చేశారు.

ఎంఎల్ఎపై కేసు నమోదు చేయాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఏడాది ముఖ్యమంత్రి అవనిగడ్డ విచ్చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలు నెర వేర్చాలని కోరుతూ జనసేన టిడిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై శాంతి యుతంగా ధర్నా చేస్తున్న వారిపై ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆయన అనుచరుడు కడపకొల్లు నరసింహారావు కార్యకర్తలతో కలిసి దాడికి పాల్ప డి గాయపరిచినందున వారిపై కేసు నమోదు చేసి పోలీసులు తమ నిష్పక్షపాతాన్ని నిరూపించుకోవాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కోరారు. శు క్రవారం ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న వారిపై దాడికి దిగిన సంఘటనను బుద్ధ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన స్వగహం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు చీకటి రోజు అని, ఎమ్మెల్యే వీధి రౌడీల ప్రవర్తించాడని విమర్శించారు. గత ఏడాది ముఖ్యమంత్రి అవనిగడ్డ వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీలు సంవత్సర కాలమైన నెరవేర్చకపోవడంతో జనసేన టిడిపి ధర్నాకు పిలుపునిచ్చినట్లు చెప్పారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై దాడికి పాల్పడడం ఏమైన చర్య అన్నారు. అవనిగడ్డ కోడూరు రోడ్డు అద్వానంగా ఉన్నందువల్లే మాచవరం సమీపంలో ఒక కారు కాలువలోకి దూసుకుపోయిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఇప్పటివరకు నియోజకవర్గంలో ఇసుక బుసక మట్టి దోచుకున్నారని ఇప్పుడు ప్రజలపై దాడి చేయడం ద్వారా తన ఫ్రాక్షన్స్ స్వభావాన్ని రౌడీయిజాన్ని తన నిజ స్వరూపం బయటపడిందని తెలిపారు. అందువల్ల ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పాల్గొన్న ఈ దాడిని పోలీసు వారు కూడా ప్రత్యక్ష సాక్షులైనందున వారిపై కేసు నమోదు చేసి పోలీసులు తమ నిజాయితీని చట్టం పట్ల వారికున్న గౌరవాన్ని నిలుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో అవనిగడ్డ కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు యా సం చిట్టిబాబు, బం డే శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ లుక్కా పిచ్చయ్య, శ్రీనివాసరావు బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధిపై బుద్ధప్రసాద్ చర్చకు రావాలి

- ఎమ్మెల్యే రమేష్‌బాబు సవాల్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తనతో ఒకే వేదికపై చర్చకు రావాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సవాల్ విసిరారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ను తనను మోసకారి ముఖ్యమంత్రి దగాకోరు ఎమ్మెల్యే అంటూ టిడిపి జనసేన వారు నినాదాలు చేశారని, ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవి కాజేసిన చంద్రబాబు నాయుడు మోసకారి అని అన్నారు. డెల్టా ఆధునికరంలో 160 కోట్లు మంజూరు చేస్తే అవుట్ ఫాల్ స్లూయిస్ నిర్మించకుండా వంతెనల పక్కన వంతెనలు కట్టి దుర్వినియోగం చేసిన బుద్ధ ప్రసాద్ దగా కోరు అని విమర్శించారు. తాము ప్రజలను దగా చేసినట్టు రుజువు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి భవిష్యత్తులో ఎన్నికల్లో కూడా పోటీ చేయనని ఎమ్మెల్యే తెలిపారు. బుద్ధ ప్రసాద్ తప్ప నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పని చేసిన వారంతా చాలా మంచివారని, బుద్ధ ప్రసాద్ అంతా మోసగాడు దగాకోరు నాయకుడు ఎవరు ఉండరని ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుద్ధ ప్రసాద్ కి సీటు రాదేమోనని భయం పట్టుకుందని, ఆయన తండ్రి మండల వెంకటకష్ణారావు దగ్గర నుండి అంబటి బ్రాహ్మణయ్య వరకు నియోజకవర్గానికి పేరు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రఖ్యాతులు తీసుకొచ్చారని, బుద్ధ ప్రసాద్ ఒక్కడే ఆ పేరుని చెరిపివేశారన్నారు. టిడిపిలో చేరి బ్రాహ్మణయ్య కుమారుడికి సీటు రాకుండా చేసిన మోసగాడని విమర్శించారు. 70 వేల మంది కాపులు ఉన్న అవనిగడ్డ నియోజకవర్గం లో టికెట్టు జనసేనకు వెళుతుందని భయంతో వాళ్ళని వెంటబెట్టుకొని వారిని మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అసత్యాలు మాట్లా డితే ఊరుకునేది లేదని నోరు అదుపులో పెట్టుకుని మాట్లా డాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కష్ణా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ పొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నప్రసాదం వితరణ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : విజయ దశమి ఉత్సవాలను పురస్కరించుకుని విజయవాడ దుర్గగుడికి కాలినడకనవేవేలే భవానీ మాలాధారులకు పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కుమార్ అందిస్తున్న సేవలు శు క్రవారం అప్రతిహతంగా కొనసాగుతున్నాయి. బొమ్ము లూరు ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన శిబిరంలో దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆయనే స్వయంగా అన్నప్రసాద వితరణ చేయడంతో పాటు కాళ్లకు బొబ్బలెక్కిన వారికి లేపనం రాయడం, విశ్రాంతి వసతి సదుపాయాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. గత 14సంవత్సరాలుగా 2లక్షల మంది భవానీలకు పుట్టగుంట అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు ప్రముఖులు కొనియాడారు. పుట్టగుంట కుటుంబ సభ్యులు పుట్టగుంట అన్విత, పుట్టగుంట అతీష్, లయన్స్ నాయకులు చలసాని వెంకటేశ్వరరావు, తాడి రంగారావు పాల్గొన్నారు.

పోత్సాహకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : సామాజికంగా, విద్యాపరంగా మరియు ఆర్థికంగా బలహీనమైన/వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం "జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం" అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షాహిద్ బాబు షేక్ తెలిపారు. యుపిఎస్‌సి నిర్వహించే ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన వారి కోసం నగదు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ లక్ష నగదు ప్రోత్సాహకం, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ. యాభై వేలు నగదు ప్రోత్సాహకం అందిస్తామన్నారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం కోసం ఇప్పుడు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దీనికి గాను అభ్యర్థులు jnanabhumi. ap.gov.in పోర్టల్లో అందించిన వెబ్ లింక్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తును నవంబర్ 4 తేదీ లోపు నమోదు చేసుకోవాలన్నారు.

15న బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : నవంబర్ 15వ తారీకు విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభని జయప్రదం చేయాలని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి యద్దనపూడి మధు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు చింతల మండలం శుక్రవారంగ్రామ శాఖ కార్యదర్శి బండ్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజాధనాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతూ దేశంలో మతోన్మాదం రెచ్చగొడుతూ మరోసారి కేంద్రంలో అధికారం చేపట్టాలని చూస్తున్నాం బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : మచిలీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా నియ మితులైన ఎం. వాణి శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజాబాబును ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇప్పటి వరకు ఆర్‌డిఓగా పనిచేసిన ఐ.కిషోర్ కాకినాడ బదిలీ అయ్యారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్‌డిఒ వాణి

సాగునీరు విడుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటిమిల్లి మండలం మెయిన్ కాలువ పరిధిలో అనుబంధ కాలవ పరిధిలో సాగుచేస్తున్న వరి ప్రస్తుతం పాలు పోసుకునే దశలో ఉందని, తగినంత నీరు సరఫరా లేకపోవడం వలన దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందని వెంటనే నీరు విడుదల చేయాలని తహసీల్దార్ సత్యనారాయణకు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం శుక్రవారం నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, మండలకార్యదర్శి లంక దాసుల అజయ్ ఘోష్, కంఠంనేను మురళి, గౌరిశెట్టి గంగవరం ప్రసాద్, నాగేశ్వరావు, బాబురావు పాల్గొన్నారు

సర్వమత శాంతి ర్యాలీ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం లోని స్థానిక రాజు పేట షాధిఖన నుండి కోనేరు సెంటర్ వరుకు పాలస్తినలోని అమాయక ప్రజలపై మరణకాండ చేస్తున్న ఇజ్రాయిల్ సైనికుల చర్యలను ఖండిస్తూ ఐక్యరాజ్య సమితి పాలస్తినాలో శాంతిని నెలకొల్పాలని కోరుతూ ఐక్యవేదిక మరియు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, షైక్ సిలార్ దాదా, అచ్చుభా పాల్గొన్నారు.

వరుణ్ హెల్త్ సెంటర్ ద్వారా వైద్య సేవలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించాలనేప్రధాన ఉద్దేశంతోనే వరుణ్ హెల్త్ సెంటర్లను ప్రారంభించారని వీటి ద్వారా ఎంతో మంది వైద్య సేవలను పొందుతున్నారని వరుణ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.సత్యనారాయణ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వరుణ్ హెల్త్ సెంటర్ వార్షిక వేడుకలను శుక్రవారం నిర్వహించారు. సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం ఏడు హెల్త్ సెంటర్లను ప్రారంభిం చినట్లు తెలిపారు. ప్రతి హెల్త్ సెంటర్‌లో తక్కువ ధరలకు ప్రాణదార మందులు అందించే జీవనధార ఫార్మాశీలు కొనసాగుతు న్నాయన్నారు. వైద్య సేవలతో పాటు తక్కువ ధరకు వైద్య పరీక్షలు అందించి మందులను కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

వార్షిక వేడుకల్లో వరుణ్ హెల్త్ సెంటర్ యాజమాన్యం





ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.